క్లుప్తంగా

ఘనంగా వినాయక చవితి



దాచేపల్లి : వినాయక చవితి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. నగర పంచాయతీతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పండుగను వైభవంగా జరుపుకున్నారు. పలు చోట్ల వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. వినాయకుడి విగ్రహాల వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, వైస్ చైర్మన్ షేక్ ఖాదర్‌భాషా, గామాలపాడు సర్పంచ్ జంగా సురేష్‌ల ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి ప్రతిమలను భక్తులకు ఉచితంగా అందించారు. ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు వినాయకుడి విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు.

పూజలు చేసిన ఎమ్మెల్సీ జంగా:
మన్సూర్‌షాపేటలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి సోమవారం పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరణ చేసిన మండపంలో వినాయకుడి విగ్రహం దర్శించుకున్న ఎమ్మెల్సీ జంగా స్వామివారి ప్రసాదం స్వీకరించారు. కమిటీ సభ్యులు ముశ్యం వెంకటేశ్వర్లు, ఉప్పల రామాంజనేయులు, ముశ్యం ఎర్రబ్బాయి, ముశ్యం శ్రీనివాసరావు, కొతవరపు శ్రీనివాసరావు తదితరులు ఎమ్మెల్సీ జంగాను సన్మానించారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కేసానుపల్లిలో పర్యటించనున్న కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : మండలంలోని కేసానుపల్లిలో స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి బుధవారం పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కోట కృష్ణ, సర్పంచ్ వినుకొండ కోటేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఎస్సీ, బీసీ కాలనీలతో పాటు పలు ప్రాంతాల్లో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే కాసు శంకుస్థాపన చేస్తారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు సహకరించండి



గురజాల : పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్ అన్నారు. స్థానిక పాస్టర్స్ అసోసియేషన్ కార్యాలయంలో వార్షికోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము నాగేశ్వరరావు, ఆదూరి మాణిక్యరావు, దానియేలు, జోజికుమార్ తదితరులున్నారు.

పల్నాడు శాంతి రక్షక వినాయక ఆలయం ఏర్పాటు



గురజాల : పల్నాడు శాంతి రక్షక వినాయక ఆలయాన్ని మంగళవారం ప్రారంభించారు. స్థానిక డీఎస్పీ కార్యాలయం సమీపంలో నూతన ఆలయం ఏర్పాటు చేసి డీఎస్పీ పల్లపురాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీసుల ఆధ్వర్యంలో మొదటి సారిగా వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు క్రీడా దుస్తులు అందజేత



విజయపురిసౌత్: ఎత్తిపోతల గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు క్రీడా దుస్తులు దాతల సహకారంతో పంపిణీ చేసినట్లు హెచ్‌ఎం దుర్గాభవాని మంగళవారం తెలిపారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్, వైస్ ప్రెసిడెంట్ బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్, తాళ్లపల్లి సర్పంచ్ గాలయ్య, మాజీ జెడ్పీటీసీ శేరెడ్డి గోపిరెడ్డి, వీరారెడ్డి, సహకారంతో క్రీడా దుస్తులు అందజేసినట్లు పేర్కొన్నారు. మాచర్ల జెడ్పీటీసీ మల్లుస్వామి చేతుల మీదుగా క్రీడా దుస్తులను విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రామ్మోహన్, మల్లీశ్వరి పాల్గొన్నారు.

కొత్త పింఛన్ల నగదు పంపిణీ

దాచేపల్లి : మండల వ్యాప్తంగా పింఛన్ నగదు పంపిణీ మంగళవారం చేశారు. మండలంలో 658కిపైగా కొత్త పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేసింది. నగర పంచాయతీ పరిధిలో చైర్మన్ సాంబయ్య, వైస్ చైర్మన్లు ఖాదర్‌బాషా, విజయ్‌కుమార్, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ, గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీపీ జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఓ బొజ్జ గణపయ్య....నీ బంటు నేనయ

ప్రతి వీధిలో గణనాథుడికి విశేష పూజలు

మాచర్ల: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని పలు వార్డులలో సోమవారం పూజా కార్యక్రమాలలో పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మూడు జిల్లాల జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 10గంటల నుంచి ఆయా వార్డులలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాల పందిళ్లను ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. పట్టణంలో పలు వార్డులతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు, వడ్డెర సంఘ నాయకులు, నెహ్రూనగర్‌లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. రోప్‌వే కాలనీ, బీఎస్ఎన్ఎల్ టవర్ వద్ద, రైల్వేస్టేషన్ ఎదురు వీధిలో, బస్టాండ్ చెట్టు వద్ద, ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత ఊరులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ సమీపంలోని బురుజు సెంటర్, పీడబ్ల్యూడీ కాలనీలో, 24వ వార్డు, రింగురోడ్డు సెంటర్‌లోని 20వ వార్డులో, శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్‌లు ప్రత్యేక పూజలు చేశారు. అన్ని ప్రాంతాలలో పూజల అనంతరం కొబ్బరికాయలు కొట్టి ప్రసాదాలు పంపిణీ చేశారు. వీరి వెంట మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, బత్తుల ఏడుకొండలు, వైస్ చైర్మన్ లు పోలూరి నరసింహారావు, కొత్తమాసు పాండురంగారావు, జిల్లా వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసశర్మ, కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు, పోలా శ్రీను, ఎంఆర్ఎఫ్ రామాంజనేయరెడ్డి, పిచ్చయ్య, నరసింహారావు, చందూగౌడ్, ఎం.శ్రీనివాసరావు, కో ఆప్షన్ మెంబర్ అనంతరావమ్మ, జీవన్, మాజీ కౌన్సిలర్‌లు సుధాకర్‌రెడ్డి, లెనిన్‌బాబుతో పాటు ఆర్యవైశ్య సంఘ నాయకులు చిల్లంచర్ల సత్యం, కొత్తమాసు బ్రహ్మారావు, ఆత్మకూరి నారాయణ, సురేష్, తిరివీధి వెంకట నాగేశ్వరరావు, కంభంపాటి అమర్, జిల్లా యువజన విభాగ నాయకుడు అప్పి శ్రీను, కోనంకి రవి, నెహ్రూనగర్ అంజి, వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

గురజాల : నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సోమవారం వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రూపాల్లో కొలువై వున్న గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. గురజాలలోని వినాయక చవితి పర్వదినం సందర్భంగా కోతమిషన్ సెంటర్‌లో, వీరభద్ర స్వామి దేవాలయం, శ్రీదేవి రైసుమిల్లు, గాంధీబొమ్మ సెంటర్‌లో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో, పెద్దబావి సెంటర్‌లలో ప్రత్యేకంగా వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. ప్రజలు గణనాథులను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండపాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మండపాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఎస్ఐలు అశోక్, అనంతకృష్ణలు చర్యలు చేపట్టారు.

సుఖసంతోషాలతో వర్ధిల్లాలి...
ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ)లు సూచించారు. వినాయకచవితి సందర్భంగా సోమవారం పలు మండపాలను సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



15వ వార్డులో ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం పీఆర్‌కె, పీవీఆర్

వాడవాడలా బొజ్జ గణపయ్య
కారెంపూడి: మండలంలో వినాయక చవితిని ప్రజలు సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రజలు దాదాపు ప్రతి ఇంట్లో మట్టి గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులు తమకు చదువు బాగా రావాలని పూజలు చేశారు. ఇదిలా ఉంటే గ్రామాల ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో సామూహిక పూజలు నిర్వహించారు. ప్రజలు ఉత్సాహంతో భక్తి శ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకున్నారు. అంకాలమ్మ గుడి సెంటర్‌లో గాంధీ బొమ్మ సెంటర్‌లో భారీ ఎత్తున వినాయక విగ్రహాలు, మండపాలు ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలంకరణలు చేశారు. కారెంపూడి గ్రామంతో పాటు వాడవాడలా వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు
రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలకు మంగళవారం పలు చోట్ల నిమజ్జన వేడుకలను గులామ్‌లు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఘనంగా నిర్వహించారు. పలు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో సుమారు 46 గణేష్ విగ్రహాలను మేళతాళాలతో ఊరేగిస్తూ ఉత్సాహంగా, ఉల్లాసంగా కేరింతలు కొడుతూ సత్రశాల వద్ద కృష్ణానదిలో నిమజ్జనం చేసేందుకు తరలివెళ్లారు. స్థానిక ఆనంద్‌పేట కాలనీలో ఏర్పాటు చేసిన 30 కేజీల స్వామివారి లడ్డూను, 15 గ్రాముల స్వామివారి బంగారు లాకెట్‌ను వైఎస్సార్ సీపీ నాయకులు పులి ఓబుల్‌రెడ్డి రూ.2.70 లక్షలకు వేలంపాటలో దక్కించుకున్నారు. సత్రశాల శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బొద్దూరి బ్రహ్మారెడ్డి దేవస్థానం నుంచి కృష్ణానది వరకు విద్యుత్ సౌకర్యంతో పాటు ఇద్దరు గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. వినాయకుని విగ్రహాలను సాయంత్రం 5గం.లలోపు కృష్ణానదిలో నిమజ్జనం చేసి పోలీసులకు, అధికారులకు సహకరించాలని తహసీల్దార్ కట్టేకోట పుల్లారావు, ఎస్ఐ సామెల్ రాజీవ్‌కుమార్, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బొద్దూరి బ్రహ్మారెడ్డి కోరారు.

విఘ్నాలు తొలగాలని...
మండలంలోని వివిధ గ్రామాలలో వాడవాడలా సోమవారం వినాయకచవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. విఘ్నాలు తొలగించే వినాయక చవితి పండుగ సందర్భంగా పాత పాలువాయిలో జెడ్పీ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి వినాయక విగ్రహం వద్ద, స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన వినాయకునికి ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, రెంటాల ఆటో సెంటర్లో వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా సీజీఎస్ కో ఆర్డినేటర్ మోర్తల ఉమామహేశ్వరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పూజల రామయ్య, రెంటాల గ్రామంలో వినాయకుని విగ్రహాల వద్ద జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, పశర్లపాడులో మండల పార్టీ యూత్ అధ్యక్షుడు గొట్టంచిన బ్రహ్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద దేవస్థానం చైర్మన్ కట్టమూరి వెంకట నాగేశ్వరరావు నేతృత్వంలో పూజలు నిర్వహించారు. ప్రజలు ఎక్కువగా మట్టి వినాయకుని విగ్రహాలకు ప్రాధాన్యతనిచ్చారు. మండలంలోని 11 గ్రామాలలో ప్రధాన కూడళ్ళలో మండపాలు, గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. వేకువజాము నుంచి గణేష్ నామంతో గ్రామాలు పులకించిపోయాయి.




గురజాలలోని కోతమిషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడు

పిడుగురాళ్లలో గణేష్ చతుర్థి..
పిడుగురాళ్ల: పట్టణంలోని గణేష్ చతుర్థి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ఏ బజారు చూసినా వినాయక చవితి పందిళ్లతో కళకళలాడింది. పట్టణంలోని గణపతి కాంప్లెక్స్ వద్ద ది కొండవీటి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని లెనిన్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద బీసీ సెల్ అధ్యక్షులు కందులూరి శివయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పట్టణంలో రూ. 1,51,116 పలికిన వినాయకుని లడ్డు
మాచర్ల: పట్టణంలోని నెహ్రూనగర్ ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద 21 కేజీల లడ్డును నెహ్రూనగర్ ప్రాంతానికి చెందిన హైట్ వీరారెడ్డి రూ.1,51,116కు కైవసం చేసుకున్నారు. 21 సంవత్సరాలుగా నెహ్రూనగర్‌లో భారీ వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం లడ్డు పాటను నిర్వహించారు. పలువురు పోటీ పడగా హైట్ వీరారెడ్డి అత్యధికంగా రూ. 1,51,116లకు దక్కించుకొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహక కమిటీ లడ్డును తలపై పెట్టుకొని ఊరేగించారు.

మాచవరంలో వినాయక చవితి వేడుకలు
మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లో వీధి వీధినా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేయడంతో గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. మండపాలలో కొలువైన స్వామికి భక్తితో పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించారు. పిన్నెల్లి గ్రామంలో ముత్యాలమ్మ గుడి, వీరబద్రుని గుడి, శివాలయాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

నిమజ్జనానికి తరలివెళ్లిన విఘ్నేశ్వరుడు ...
పూజల అనంతరం విఘ్నేశ్వరుని లడ్డు వేలంపాటలు నిర్వహించారు. భక్తులు పోటీపడి స్వామి వారి లడ్డులు దక్కించుకున్నారు. భక్తులు స్వామి వారి విగ్రహాలను గ్రామ పురవీధుల్లో డీజే, తీన్‌మార్ డప్పులతో ఘనంగా ఊరేగించారు. ఊరేగింపులో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మహాగణపతి విగ్రహాలను మండలంలోని గోవిందాపురం వద్ద కృష్ణానదిలో నిమజ్జనానికి తరలించారు. ఘాట్‌ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ సమీర్ బాషా ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. రాత్రి వరకు కొనసాగడంతో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి, ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.



అంకాలమ్మ గుడి సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీ గణపతి



ఆనంద్‌పేట కాలనీలో వినాయకుడి 30 కేజీల లడ్డూతో వైఎస్సార్ సీపీ నాయకులు పులి ఓబుల్‌రెడ్డి



వినాయకుని లడ్డును కైవసం చేసుకున్న హైట్ వీరారెడ్డి



పిడుగురాళ్లలో రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం



నిమజ్జనానికి ఊరేగింపుగా తరలివెళ్తున్న విఘ్నేశ్వరుని విగ్రహం



రెంటచింతలలోని సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల వద్ద గణనాథుడు

అందరికీ ఆరోగ్యం జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం



జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే నిర్వహిస్తున్న జిల్లా మలేరియా అధికారి

మాచర్ల రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్క అధికారి ఖచ్చితంగా సర్వే నిర్వహించి వ్యాధిగ్రస్తులకు వైద్యమందించాలని జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ కోరారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను నిర్వహించి ఆయన మాట్లాడారు. జిల్లాలోని ప్రతి ఒక్క పీహెచ్‌సీలో సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్ళి అనారోగ్యానికి గురవుతున్న వారిని గుర్తించి తగు జాగ్రత్తలు చెప్పాలని, వారికి అవసరమైన మందులను అందించటమే కాకుండా శస్త్ర చికిత్స అవసరమైన వారిని గుర్తించి దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు టి.నాగేశ్వరరావు, సీహెచ్ శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, కోటేశ్వరమ్మ, మణికుమారి తదితరులున్నారు.

అనైతిక పొత్తులను ప్రజలు గమనిస్తారు

వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షుడు మహేష్ నాయక్

గురజాల : టీడీపీ–జనసేన అనైతిక పొత్తులను ప్రజలు గమనిస్తున్నారని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షుడు బాణావత్ మహేష్ నాయక్ అన్నారు. ఆయన మండలంలోని దైద గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో రూ.371 కోట్లు నిధులు దుర్వినియోగం జరిగిన మాట వాస్తవమేనని న్యాయస్థానంలో రుజువు అవుతుందన్నారు. నారా చంద్రబాబునాయుడుకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వత్తాసు పలకడం రానున్న ఎన్నికల్లో టీడీపీతో కలిసి పోటీ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ముసుగులో చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్‌లు ఇద్దరూ ఒక్కటేనన్నారు. ఈ విషయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

నేటి నుంచి ఆధార్ క్యాంపులు

మాచవరం: మండలంలో నేటి నుంచి షెడ్యూల్ ప్రకారం ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. 20న మోర్జంపాడు, మాచవరం, 21న శ్రీరుక్మిణీపురం, తురకపాలెం, 22న పిల్లుట్ల, ఆకురాజుపల్లి, 23న మల్లవోలు, గంగిరెడ్డిపాలెం గ్రామాల్లో క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాంపులలో ఆధార్ నమోదు, ఆధార్ అప్‌డేట్ సేవలు ఉచితంగా అందిస్తారని, కావున ఆయా గ్రామాల ప్రజలు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

శివారు కాలనీలు సైతం అభివృద్ధి

- ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీదే
- 6వ వార్డు నుంచి ఇంటింటికీ మంచి నీటి పథకానికి శ్రీ కారం
- రూ. 949 కోట్లతో పిడుగురాళ్ల పట్టణ అభివృద్ధి



ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి హారతులిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

పిడుగురాళ్ల: శివారు కాలనీలను సైతం అభివృద్ధి చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 6వ వార్డులో సంజీవరెడ్డి నగర్ 2వ సచివాలయ పరిధిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పక్క శ్రీనివాస కాలనీ నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి వార్డు కౌన్సిలర్ అజ్మీర శారద, వార్డు కన్వీనర్ ఇల్లూరి వెంకయ్యల ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. మహిళలు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి హారతులిచ్చారు. ఇంటింటికీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే వివరించారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్లను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. వార్డులోని ఎస్టీ శ్మశాన వాటిక అభివృద్ధిని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి దృష్టికి తీసుకొని రావటంతో వెంటనే అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. వార్డులో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలకు పూజల అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని అన్నారు. అలాగే పిడుగురాళ్ల పట్టణంలో రూ. 949 కోట్లతో అభివృద్ధి చేపట్టడం జరిగిందని తెలిపారు. పట్టణంలో తాగునీటి ప్రాజెక్టును ఈ వార్డు నుంచే ప్రారంభించి వార్డులోని ప్రతి ఇంటికీ తాగునీరు అందించటం జరిగిందన్నారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు ఇప్పటికే నిర్మించటం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు నివసిస్తున్న ఈ ప్రాంతానికి మొదటి ప్రాధాన్యత కల్పించి కృష్ణా జలాలు అందించటం జరిగిందన్నారు. ఇప్పటికే పట్టణంలో సుమారు 7 వేల కనెక్షన్లు ఇవ్వటం జరిగిందన్నారు. వచ్చే సంవత్సరానికి మరో 10 వేలు ఇస్తామని, దీంతో పట్టణంలోని ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన కృష్ణా జలాలు పైపులైన్ ద్వారా తీసుకొనివస్తామని ఆయన తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్రంలోనే అత్యధిక నిధులను తీసుకొని వచ్చి పిడుగురాళ్ల పట్టణాన్ని అభివృద్ధి చేసిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతుండటంతో ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అజ్మీర శారద, వార్డు కన్వీనర్ ఇల్లూరి వెంకయ్య, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్‌లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోడూరి ప్రసాద్, వెంకటేశ్వర్లు, కొమ్ము కల్యాణ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




పార్టీలో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, 6వ వార్డు నాయకులు

అభివృద్ధి చూసే పార్టీలో చేరికలు
అభివృద్ధి చూసే ఇతర పార్టీల నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 6వ వార్డులో వార్డు కౌన్సిలర్ అజ్మీర శారద, వార్డు కన్వీనర్ ఇల్లూరి వెంకయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో పలువురు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ ఫలాలను చూసి మొన్న గురజాల, నిన్న దాచేపల్లి, నేడు పిడుగురాళ్ల ఇలా ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీలోకి ఇతర పార్టీల నుంచి చేరికలు మొదలయ్యాయని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలియజేశారు. పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పార్టీలో చేరిన వారికి కూడా ప్రాధాన్యత కల్పిస్తామని తెలియజేశారు. కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, కౌన్సిలర్ అజ్మీర శారద, వార్డు కన్వీనర్ ఇల్లూరి వెంకయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష సమావేశం

మాచవరం: ఏపీ ఎన్నికల అధికారి, పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న ఓటర్ల నమోదు, తొలగింపు సవరణల కార్యక్రమాల్లో బీఎల్‌వోలు నమోదు చేస్తున్న ఓటర్ల జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేసి, తప్పిదాలు లేని ఓటర్ల జాబితాలను తయారు చేసేందుకు సహకరించాలని ఆర్డీఓ అద్దెయ్య పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ఏఈఆర్ఓలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల కన్వీనర్లు, ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా ప్రీ రివిజన్, ఇంటింటి సర్వే, మరణాల తొలగింపులు, సవరణలు, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై చర్చించారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో దాచేపల్లి, గురజాల, మాచవరం, పిడుగురాళ్ల తహసీల్దార్లు, డీటీలు, ఆయా పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్లు, బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఆర్డీఓ అద్దెయ్య